సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

RBI/2019-20/232
A.P. (DIR Series) Circular No. 31

మే 18, 2020

ఆథరైజ్డ్ డీలర్లు కేటగిరి - I

అమ్మా / అయ్యా,

**నష్టభయ నిర్వహణ మరియు బ్యాంకులమధ్య లావాదేవీలు - విదేశీ మారక రిస్క్ తేదీని (ఫారిన్ ఎక్స్చేంజ్ రిస్క్ డేట్) 'హెడ్జ్' చేయుట**

విదేశీ మారక నష్టభయాన్ని 'హెడ్జ్' చేయుటకు, ఏప్రిల్ 7, 2020 తేదీన A.P.(DIR Series) సర్క్యులర్ నం. 29, ద్వారా జారీచేసిన మార్గదర్శకాలు దయచేసి చూడండి. ఈ మార్గదర్శకాలు, జూన్ 1, 2020 తేదీనుండి అమలులోనికి రావలసి ఉంది.

2. కానీ, మార్కెట్ భాగస్వాములనుండి వచ్చిన అభ్యర్థనలకు అనుకూలంగా మరియు నావల్ కరోనా వైరస్ వ్యాధి (కోవిడ్ - 19) చెలరేగిన కారణంగా, ఈ నిర్దేశాలు, సెప్టెంబర్ 1, 2020 తేదీనుండి అమలుపరచాలని, నిర్ణయించడం జరిగింది.

3. A.P. (DIR Series) సర్క్యులర్ నం. 23, మార్చి 27, 2020 ద్వారా, బ్యాంకులు 'ఆఫ్ షోర్ నాన్ - డెలివరబుల్ రుపీ డెరివేటివ్ మార్కెట్లలో' పాల్గొనుటకు జారీచేసిన మార్గదర్శకాలు, ఇంతకు ముందు నిర్ణయించినట్లే, జూన్ 1, 2020 నుండి అమలులోకి వస్తాయి.

4. ఈ సర్క్యులర్ లోని ఆదేశాలు, విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, 1999 (1999 లో 42 వది), సెక్షన్ 10 (4) మరియు 11 (1) క్రింద, ఇతర చట్ట పరమైన ఉత్తరువులు / అనుమతులకు భంగం కానివిధంగా, జారీచేయబడ్డాయి.

మీ విశ్వాసపాత్రులు,

(డింపుల్ భాండియా)
జనరల్ మానేజర్ ఇన్-చార్జ్